రేపటి నుంచి హరికథా మహోత్సవాలు

తెలుగుయూనివర్సిటీ, జనవరి 30 : కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో విశాంత్ర ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారి 72వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 1నుంచి 7వ తేదీవరకు వారం రోజుల పాటు హరికథా మహోత్సవాలను నిర్వహించనున్నారు. నల్లకుంట శృంగేరి శంకరమఠం ప్రాంగణంలో హరికథా మహోత్సవాలు జరుగనున్నాయి. 1న డాక్టర్ సప్పా భారతిచే శివలీలు హరికథా గానం, 2న ఎర్రా శ్రీనివాస్‌చే గజేంద్రమోక్షం, 3న ఆర్. రేఖచే వినాయక విజయం, 4న మడమల రాంబాబుచే మహాకవి కాళిదాసు, 5న డాక్టర్ పి. రఘు చే హరికథ, జల్దా విశ్వనాథ జయరాములుచే శ్రీనివాస కల్యాణం, 6న కట్టా జె.జె. నారాయణచే భక్త మార్కండేయ, 7న గరిమెళ్ల సత్యవతిచే సీతారామ కల్యాణం హరికథ ఉంటుంది.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

చిక్కడపల్లి, జనవరి 30 : మాతా వాకర్స్ క్లబ్, రఘువీర్ విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్, పద్మకాలనీ హౌసింగ్ సొసైటీ సంయుక్త ఆధ్వరయలో బుధవారం నల్లకుంటలోని పద్మకాలనీ కమ్యూనిటీహాల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మాతావాకర్స్ క్లబ్ కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగేశ్వర రావు తెలిపారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలో ఆయన మాట్లాడారు. ఉదయం 7.30 గంటలకు ఈ వైద్య శిబిరం ప్రారంభమౌతుందని, ముఖ్యఅతిగా వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు కె. రామానందం హాజరుకానున్నట్లు తెలిపారు. గురునానక్ కేర్ ఆస్పత్రి సౌజన్యంతో నిర్వహించే ఈ శిబిరంలో వైద్యు నిపుణులు బీపీ, షుగర్, ఈసీజీతో పాటు నేత్ర, దంత పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేస్తోంది

చిక్కడపల్లి, జనవరి 30 : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని కాంగ్రెస్‌పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు సునీతారావు అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ మహిళా కాంగ్రెస్ రివ్యూ మీటింగ్ మంగళావారం బాగ్ లింగంపల్లి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

బస్తీల అభివృద్ధికి కృషి

■ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, జనవరి 30: రాంనగర్ డివిజన్ సాగర్‌లాల్ ఆసుపత్రి, హరినగర్‌లలో రూ. 2.05 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి బస్తీ, కాలనీల్లో పెద్ద ఎత్తున రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. బస్తీల్లో మౌలిక సదుపాలు కల్పించడంతో పాటు, అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. బస్తీల్లో డ్రైనేజీ, మంచి నీరు, విద్యుత్, రోడ్లు వంటి కనీస సౌకర్యాలకల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ కార్పొరేటర్ కె.రవి చారి, జీహెచ్ఎంసీ డీఈ గీత, వర్క్ఇన్‌స్పెక్టర్ శివ, బీఆర్ఎస్ నాయకులు ముఠా జయసింహ, దామోదర్‌రెడ్డి, డేవిడ్ రాజ్, ఎర్రం శేఖర్, గోక నవీన్, రజినీకాంత్‌గౌడ్, భాస్కర్‌నేత, ముదిగొండ మురళి తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌లాల్ ఆసుపత్రి వద్ద రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గోపాల్

తాగు నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

కవాడిగూడ, జనవరి 30: నియోజకవర్గంలో డ్రైనేజీ, తాగు నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఈ మేరకు మంగళవారం కవాడిగూడ డివిజన్ దోమలగూడ తాళ్లబస్తీలో రూ.7లక్షల వ్యయంతో డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులు, అదే విధంగా దోమలగూడ గగన్‌మహల్‌లో రూ. 7 లక్షల వ్యయంతో తాగు నీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ గోడ్చల రచనశ్రీ, మాజీ కార్పొరేటర్ టి. రవీందర్, జలమండలి డీజీఎం కార్తిక్‌రెడ్డి, సెక్షన్ మేనేజర్ శ్రీధర్, ఏఈ సాయినాథ్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డివిజన్‌లో కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు ముఠా జైసింహ, కవాడిగూడ డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎన్‌డీ సాయి కృష్ణ, నాయకులు కల్వ గోపి, రమేశ్, మధు, పి. ప్రభాకర్, గొల్లగడ్డ రాజశేఖర్‌గౌడ్, మధు, రాంచందర్, ఆర్. రాజేశ్, ఎస్. యాదగిరి, శ్రీకాంత్, శ్రీను, మధవి, లక్ష్మీనారాయణ, రూపా, మంజుల, సుశీల, బీజేపీ రాష్ట్ర నాయకులు జి. వెంకటేశ్, కవాడిగూడ అధ్యక్ష, కార్యదర్శులు ఎంసీ మహేందర్‌బాబు, ప్రభాకర్ గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.

గగన్‌మహల్‌లో తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గోపాల్

క్యాలెండర్ ఆవిష్కరణ

తెలంగాణ రిటైర్డ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్‌ను మంగళవారం డాక్టర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా వారు పెన్షనర్‌ల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కె. యాదయ్యగౌడ్, నాగమాంబ, జిల్లా నాయకులు డి శివరాజ్, కృష్ణమూర్తి పాల్గొన్నారు. – సుల్తాన్‌బజార్, జనవరి 30

■ ప్రాణాల్ని కాపాడే ఆయుధం హెల్మెట్ : ఏసీపీ శంకర్‌రాజు

మెహిదీపట్నంలోని జి. పుల్లారెడ్డి కళాశాలలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ సమస్యలపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్‌రాజు

మెహిదీపట్నం, జనవరి 30 : హెల్మెట్ మన ప్రాణాల్ని కాపాడే ఆయుధమని హెల్మెట్ లేని ప్రయాణం పరలోకానికి మార్గమని టీటీఐ బేగంపేట ఏసీపీ జి. శంకర్‌రాజు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా మెహిదీపట్నంలోని జి. పుల్లారెడ్డి కళాశాలలో నెహ్రూ యువ సంఘటన్ యువజన సర్వీసుల శాఖ అధ్వర్యంలో ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏసీపీ మాట్లాడుతూ ద్విచక్రవాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మాధవరెడ్డి, గౌహర్‌సుల్తానా, అర్చనరెడ్డి, నసీబ్‌బాషా, రవికుమార్, ఖుష్బుగుప్తా, ఇన్‌స్పెక్టర్ వి. రాంచందర్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు కూల్చివేతతో రోడ్డున పడ్డాం

డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వాలని వివేకానందనగర్ వాసుల నిరసన

ఇండ్లు కూల్చిన చోటే కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న బస్తీ వాసులు

చిక్కడపల్లి, జనవరి 30 : అధికారులు ఇండ్లు కూల్చివేయడంతో రోడ్డున పడ్డామని వెంటనే తమకు డబుల్ బేడ్‌రూంలు కేటాయించాలని స్వామి వివేకానంద నగర్ బస్తీవాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గాంధీనగర్ డివిజన్‌లోని స్వామి వివేకానంద్‌నగర్ బస్తీలో సోమవారం రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు 20 ఇడ్లు కూల్చివేశారు. దీంతో తమకు ఎలాంటి ఆధారం లేకుండా చేశారని మంగళవారం బస్తీ వాసులు వారి ఇండ్లు కూల్చిన చోటే కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు ఎంబి.కృష్ణ, జాన్, నరేశ్, జ్ఞానేశ్, ఆనంద్, భారతి, సువర్ణ, భాగ్యలక్ష్మి, పూజ, కన్యకుమారి మాట్లాడుతూ.. అధికారులు ఇండ్లను నెల మట్టం చేయడంతో రోడ్డు పై జీవనం కొనసాగిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం తమకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చేంత వరకు నిరసన కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.

న్యాయం జరిగేంత వరకు పోరాటం

స్వామి వివేనందనగర్ బస్తీ వాసలుకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని స్థానిక డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ అన్నారు. యుద్ధ ప్రాతిపదికన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని మంగళవారం ఆమె ముషీరాబాద్ తాసీల్దార్ వెంకట లక్ష్మిని కలిసి వినతి పత్రం ఇచ్చారు.

మైనారిటీ గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

తెలుగుయూనివర్సిటీ, జనవరి 30 : కింగ్‌కోఠి హైదర్‌గూడ భారతీయ విద్యాభవన్ సమీపంలో గల ఖైరతాబాద్ మండలం మైనారిటీ గురుకుల పాఠశాలలో 2024-25విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతితో పాటు ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నర్మద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంఎల్‌టీలో మైనారిటీ, నాన్ మైనారిటీ(బీసీ,ఎస్సీ,ఎస్టీ)లు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. 5వ తరగతిలో ముందుగా వచ్చిన విద్యార్థులకు సీట్లు కేటాయిస్తామని, ఇతరులకు లక్కీడ్రా ద్వారా సీట్లను ఇస్తామన్నారు. ఫిబ్రవరి 6వ తేదీవరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుల కొరకు www.tmreistelangana.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ఆమె సూచించారు.

గోల్కొండ ఏరియా దవాఖానలో తనిఖీలు

గోల్కొండ ఏరియా ప్రభుత్వ దవాఖాన తనిఖీల్లో పాల్గొన్న వైద్యుల బృందం, వైద్యాధికారులు

మెహిదీపట్నం, జనవరి 30 : నేషనల్ క్వాలిటీ అసెస్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా గోల్కొండ ఏరియా ప్రభుత్వ దవాఖానలో మంగళవారం వైద్యాధికారులు తనిఖీ నిర్వహించి ఓపీ, సానిటైజేషన్, అడ్మిషన్ తదితర వైద్య సేవల పనితీరు పై ఆరాతీశారు. నిజామాబాద్ ఆర్మూర్ ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ నాగరాజు అధ్వర్యంలో డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ప్రవీణ్ డాక్టర్ మహ్మద్ మజురుల్లాక్వాలిటీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ఆర్ఎంఒ డాక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

టీపీజేఎంఏ అధ్యక్షుడిగా గౌరీ సతీశ్ ఎన్నిక

సమావేశంలో మాట్లాడుతున్న గౌరి సతీశ్

చిక్కడపల్లి, జనవరి 30 : తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం (టీపీజేఎంఏ) అధ్యక్షుడిగా గౌరి సతీశ్ విజయం సాధించారు.

తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం ఎన్నికలు మంగళ వారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. అధ్యక్ష పదవికి గౌరిసతీశ్, పి. జగదీశ్ పోటీ చేశారు. మొత్తం 52 ఓట్లు పోల్ కాగా అందులో 40 ఓట్లు గౌరిసతీశ్‌కు, 9 ఓట్లు జగదీశ్‌కు, మూడు నోటకు పోలయ్యాయి. ప్రధాన కార్యదర్శి పదవికి విషువర్దన్, తిరుపతిరెడ్డి, నరేందర్‌రెడ్డి పోటీ చేయగా విష్ణువర్దన్‌కు 27 ఓట్లతో విజయం సాధించారు. గౌరవ అధ్యక్షుడు ఎ. వరదారెడ్డి, డాక్టర్ శ్రావణ్‌కుమార్, నరేందర్‌రెడ్డి, అప్సర్‌పషా ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.

■ కోదండరామ్‌కు సన్మానం



ప్రొ. కోదండరామ్‌ను సన్మానిస్తున్న సంఘం నాయకులు నర్సయ్య, మహేందర్ తదితరులు

చిక్కడపల్లి, జనవరి 30 : తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా దివ్యాంగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హబీబ్‌మియా మాట్లాడుతూ.. దివ్యాంగ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీ కోదండరామ్‌ను కోరడంతో ఆయన సానుకూలంగా స్పదించారని తెలిపారు, ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి వెంకట నర్సయ్య, సంయుక్త కార్యదర్శి వేదకుమారి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు బొల్లం మహేందర్, శ్రీనివాసులు, రమేశ్, ఎన్. శ్రీనివాసరావు, సాంబశివరావు, వెకన్న, కటిలింగం, పరశురామ్, ఆంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

■ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో విద్యార్థుల హవా

గోల్నాక, జనవరి 30 : కర్నాటక బెంగుళూరు యూనివర్సిటీలో ఈనెల 28, 29 తేదీల్లో నిర్వహించిన 6వ విఫాకప్ జాతీయ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో అంబర్‌పేటకు చెందిన కవిత తైక్వాండో అకాడమీకి చెందిన విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఈ పోటీల్లో దేశ వ్యాప్తంగా విద్యార్థులు పాల్గొనగా పుమ్సీ, క్యొరిగి విభాగాల్లో అంబర్‌పేట ఏడుగురు విద్యార్థులు 2 గోల్డ్ మెడల్స్ తో పాటు మొత్తం 14 సిల్వర్, కాంస్యం పథకాలు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం శ్రీనివాసపురంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోఅకాడమీ శిక్షకులు బి. కవిత, మేనేజర్ శ్రీకాంత్, శిక్షకుడు సందీప్‌గుప్త తదితరులు విద్యార్థులను అభినందించారు.

నైపుణ్యాభివృద్ధికి జాతీయ విద్యావిధానం తోడ్పాటు

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ సహకారంతో జాతీయ విద్యావిధానం-2020 అనే అంశంపై జాతీయ సదస్సు మంగళవారం ఓయూలోని ఐపీఈ హాల్‌లో నిర్వహించారు. అనంతరం సోషల్ సైన్స్ రీసెర్చ్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి మాధవిదేవి, ఐపీఈ మాజీ డైరెక్టర్, సీనియర్ ప్రొఫెసర్ ఆర్.కె. మిశ్రా, ఐసీఏఆర్ మాజీ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎడీ దివాన్, రిటైర్డ్ డీన్ ప్రొఫెసర్ సాయికుమార్, ప్రొఫెసర్ ప్యాట్రిక్స్ అంటోని, శ్రీనివాసమూర్తి, ఐసీఎస్ఎస్ఆర్ గౌరవ డైరెక్టర్, ప్రొఫెసర్ బి. సుధాకర్‌రెడ్డి, హరిత, పిన్సిపాల్ డాక్టర్ ఎ. నీతాపోలే తదితరులు పాల్గొన్నారు. – కాచిగూడ, జనవరి 30

ధర్మనిధి పురస్కారాలు ప్రదానం

తెలుగు యూనివర్సిటీ, జనవరి 30: పురస్కారాలు కవి, రచయితలకు ప్రోత్సాహాన్ని కలిగిస్తాయని శాసనమండలి పూర్వ సభ్యుడు ఎం.రాంచందర్‌రావు అన్నారు. తెలుగు సాహిత్య ప్రక్రియలలో దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఎనిమిది మంది సాహితీవేత్తలకు ధర్మనిధి సాహిత్య పురస్కారాలను తెలంగాణ సారస్వత పరిషత్తు మంగళవారం సాయంత్రం ప్రదానం చేసింది. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బూర్గుల రంగనాథరావు పురస్కారాన్ని కోటం చంద్రశేఖర్‌కు, డాక్టర్ కె.అంజిరెడ్డి పురస్కారాన్ని చంద్ర శేఖర్ ఆజాద్‌కు, డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య పురస్కారాన్ని ఎం. నారాయణశర్మకు, తిరుమల స్వరాజ్యలక్ష్మి పురస్కారాన్ని సమ్మెట ఉమాదేవికి, ఆచార్య మడుపు కులశేఖర రావు పురస్కారాన్ని దాస్యం సేనాధిపతికి, డాక్టర్ బి.ఎన్ శాస్త్రి పురస్కారాన్ని శ్రీరామోజు హరగోపాల్‌కు, నారపరాజు రాఘవ సీత పురస్కారాన్ని డాక్టర్ ఎన్.అనంతలక్ష్మికి, డాక్టర్ బెజవాడ గోపాల్ రెడ్డి పురస్కారాన్ని డాక్టర్ బెల్లి యాదయ్యకు అందజేశారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య, కార్యవర్గ సభ్యుడు రింగు రామ్మూర్తి పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌పై వ్యక్తి మృతి

కాచిగూడ, జనవరి 30: ఫుట్‌పాత్‌పై వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ ఎస్సై డి. సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(50) కాచిగూడ స్టేషన్ రోడ్డులోని పంజాబ్ వైన్స్ ఫుట్‌పాత్‌పై అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై గోధుమ రంగు చొక్క, నలుపు రంగు ప్యాంట్ ధరించి ఎత్తు 5.5 ఉన్నట్లు తెలిపారు. వివరాలకు 8712660542లో సంప్రదించాలని ఎస్సై కోరారు.

వ్యక్తి అదృశ్యం

యూసుఫ్‌ఖాన్

కార్వాన్, జనవరి 30 : వ్యక్తి అదృశ్యమైన ఘటన టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ సీహెచ్. శ్రీనివాస్ తెలిపిన ప్రకారం.. జిర్రాలో నివసించే యూసుఫ్‌ఖాన్(52)కు మాటలు రావు. కాగా గత డిసెంబర్ 5న ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన యూసుఫ్ ఖాన్ తిరిగి రాలేదు. దీంతో అతని భార్య హసీనా బీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ యాదయ్య తెలిపారు.

సుందరకాండ కార్యసిద్ధి హోమం

చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో శత హనుమాన్ చాలీసా సహిత శ్రీమత్ సుందరకాండ కార్యసిద్ధి హోమం వైభవంగా జరిగింది. మంగళవారం ఉదయం చాలీసా సహిత సుందరకాండ హోమం, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేవాలయం కార్యనిర్వహణాధికారి మాచర్ల దేవనాధం పాల్గొన్నారు. – చిక్కడపల్లి, జనవరి 30

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

■ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ తదితరులు

కాచిగూడ, జనవరి 30: డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. అదేవిధంగా అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి కామ్‌గార్‌నగర్‌లో నివసిస్తున్న పేదలకు డబుల్‌బెడ్రూమ్‌లు కట్టించేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. మంగళవారం గోల్నాక డివిజన్‌లోని కామ్‌గార్‌నగర్‌లో రూ.9లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను గోల్నాక కార్పొటర్ దూసరి లావణ్యతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు బస్తీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కామ్‌గార్‌నగర్‌లో రెండు చేతిపంపుల మరమ్మతులు, నూతన చేతి పంపు ఏర్పాటు, కమ్యూనిటీహాల్‌కు మరమ్మతులు, నూతన రోడ్ల నిర్మా ణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం సన్యాసిరావు, ఏఈ భావన, ఏటీఓ వెంకటేశ్‌యాదవ్, సురేశ్‌గౌడ్, అంజయ్యచారి, పట్లూరి సతీశ్, బుచ్చిరెడ్డి, బాల్‌రాజు, స్థానికులు పాల్గొన్నారు.

అయోధ్యలో ఫిబ్రవరి 20 నుంచి అన్నప్రసాద వితరణ

అబిడ్స్, జనవరి 30: అయోధ్యలోని రామ మందిరం ప్రాంగణంలో భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి (బాస్) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20 నుంచి మార్చి రెండవ తేదీ వరకు ప్రతి రోజు 30 వేల మందికి ఉచితంగా అల్పాహారం, అన్న ప్రసాదం అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బాస్ అధ్యక్షుడు కె. రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి విజయ్‌భాస్కర్, కోశాధికారి మేడిశెట్టి రాకేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు రామమందిరం వద్ద అన్నదానం నిర్వహించేందుకు ఆలిండియా వీహెచ్‌పీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోటేశ్వర్‌రావు శర్మతో చర్చలు జరపడంతో ఆయన అన్న ప్రసాదం పంపిణీకి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు.

గురురావిదాస్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

రవీంద్రభారతి, జనవరి 30 : గురు రవిదాస్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని మాదిగ, మాదిగ ఉపకులాల ఫెడరేషన్ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఫెడరేషన్ చైర్మన్ డా. చీమ శ్రీనివాస్‌మాట్లాడుతూ మాదిగ ఉపకులాలల సంఘాలన్నీ కలిసి మాదిగ, మాదిగ ఉపకులాల ఫెడరేషన్‌గా ఏర్పడ్డాయని అన్నారు. చైర్మన్‌గా చీమ శ్రీనివాస్, కన్వీనర్‌గా ఓరుగంటి ఆనంద్,సలహాదారుగా ఆరెపల్లి రాజేందర్, అధికార ప్రతినిధి పి.వీరస్వామి, గౌరవ చైర్మన్‌గా డా.రాజమౌళి, వైస్ చైర్మన్‌గా గడ్డం యాదయ్య, పవన్‌కుమా ర్, కొమ్ము ప్రవీణ్, పశుపతి, కో కన్వీనర్‌గా జన్ను భాస్కర్, గంధం రాములు శివకుమార్‌ను ఎన్నుకున్నారు.

గాంధీకి ఘన నివాళి

నాంపల్లి గృహకల్ప ఆవరణలోని జిల్లా శాఖ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు ఎస్ఎం.ముజీబ్‌హుస్సేనీ

గాంధీభవన్‌లో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిన్న టీపీసీసీ కార్యదర్శి మణిలాల్ షా, పద్మావతి, హరి, రాములు

కవాడిగూడలోని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ పార్టీ బాగ్‌అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు గడ్డం శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో...

అంబర్‌పేట / అబిడ్స్ / కవాడిగూడ / సుల్తాన్‌బజార్, జనవరి 30 : అంబర్‌పేటలో గాంధీ వర్ధంతిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ బాగ్‌అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు గడ్డం శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

● గాంధీభవన్‌లో టీపీసీసీ కార్యదర్శి మణి లాల్ షా, పద్మావతి, హరి, రాములు, నర్సింగ్‌రావు, రాజేందర్‌యాదవ్, కె. కేశవ, శ్రీకిషన్ మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాలులర్పించారు.

● మహాత్మాగాంధీ వర్ధంతిని మంగళవారం కవాడిగూడలోని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

● నాంపల్లి గృహకల్ప ఆవరణలోని జిల్లా శాఖ కార్యాలయంలో గాంధీ వర్ధంతి సందర్భంగా టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వంశీ-లేఖిని సాహితీ పురస్కారాల ప్రదానం

వంశీ కల్చరల్ అండ్ ఎడ్యూకేషనల్ ట్రస్ట్, లేఖిని రచయిత్రుల వేదిక ఆధ్వర్యంలో మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో వంశీ-లేఖిని జాతీయ సాహితీ పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో రచయిత్రి పొత్తూరి విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని ఆచార్య సుమతి, నాగలక్ష్మి, కామేశ్వరి, సుజల, శాంతాదేవి, గౌరీలక్ష్మి భానుమతి, జయశ్యామల, లక్ష్మిలకు పురస్కారాలను ప్రదానం చేశారు. వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అత్తలూరి విజయలక్ష్మి, తెన్నేటి సుధాదేవి, శైలజ సుకరపల్లి తదితరులు పాల్గొన్నారు. – ముషీరాబాద్, జనవరి 30

పోటీ పరీక్షల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

క్యాట్ ఒలంపియాడ్‌లో ప్రతిభ కనబర్చిన నల్లకుంట శ్రీచైతన్య విద్యార్థులు

అంబర్‌పేట, జనవరి 30: రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన క్యాట్ ఒలంపియాడ్ పరీక్షల్లో నల్లకుంటకు చెందిన శ్రీచైతన్య విద్యార్థులు ప్రతిభను కనబర్చారు.ఈ విద్యార్థులకు జోన్ ఏజీఎం సతీశ్ సర్టిఫికెట్లు, బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రవీణ్, వైస్ ప్రిన్సిపాల్ కీర్తి, జోన్ కో-ఆర్డినేటర్ పుల్లారావు, డీన్ నీలగిరి, ఇన్‌చార్జులు హరికృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE XVII Addl. SENIOR CIVIL JUDGE :CITY CIVIL COURT: AT: HYDERABAD
O.S No. 3 OF 2024
Between:
Ramapuram Hari Nath and 9 Others ...Plaintiffs
AND
The Tahsildar and another ....Defendants
To,
All Concern ...Defendant No. 2
Whereas, the above named Plaintiffs have filed the above suit for seeking permission of the Hon'ble Court to declare that the Plaintiffs are the legal heirs and successors of Late Smt. R. Gunavathi @ Ramapuram Gunavathi W/o. Late R. Ramchander Rao @ Ramapuram Ramchandra Rao who died on 18-03-1993. Schedule of property i.e., All that the House bearing Municipal Number 13-1-114/2, admeasuring 323 Square Yards, situated at Aziz Bagh, Seetarambagh, Hyderabad Telangana State and boundaries now existing North: Neighbours Property; South: Road; East: H. No. 13-1-91/A/2; West: H. No. 13-1-90/10. The above said case is posted on 15-02-2024 for the objections and claims of All Concerned to appear before the above said Court on 15-02-2024 at 10.30 A.M and to submit objections/ claims along with producing all documents if any to before above Hon'ble Court. If no objection received, the Hon'ble Court will be heard and determined in absence all concerned and pass the Order/s as per Law.
// BY THE ORDER OF THE COURT//
M/s. SURENDER KUMAR AGARWAL
Advocate
#4-4-101/1, 1st Floor, Kokkonda Complex, Sultan Bazar, Hyderabad-500 095 Telangana. Cell: 09391107084